MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association



TS-bPASS

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595



HAPPY Independence DAY

# క్రైమ్ మిర్రర్

Voice of Anti Corruption

తెలంగాణ జిల్లాలు

మంగళవారం 20-1-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్


## టీయూడబ్ల్యూజే (హెచ్-143) యూనియన్ నూతన కార్యవర్గం

**టీయూడబ్ల్యూజే (హెచ్-143) యూనియన్ చిట్యాల మండల అధ్యక్షుడు, కార్యదర్శి, ఉపాధ్యక్షుడి ఎన్నిక**

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** టీయూడబ్ల్యూజే యు హెచ్-143 యూనియన్ అధ్యక్షుడిగా రేగొండ వేణుమాధవ్, ప్రధాన కార్యదర్శి గా చెన్నోజు చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడిగా అంతటి శ్రీనివాస్ గౌడ్ లు ఎన్నికైనారు. చిట్యాల బిఆర్ ఫంక్షన్ హాల్ లో సోమవారం యూనియన్ సమావేశం నియోజగవర్గ అధ్యక్షుడు కొమ్ము గిరి అధ్యక్షతన జరిగినది. సమావేశం లో నూతన కమిటీ ని ఎన్నుకోగా అధ్యక్షుడిగా రేగొండ వేణుమాధవ్, ప్రధానకార్యదర్శి గా చెన్నోజు చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడిగా అంతటి శ్రీనివాస్ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు బస్సా శ్రీనివాస్, నియోజగవర్గ సలహాదారుడు జిట్ట నరేష్, టిఈఎంజెయు నియోజకవర్గ అధ్యక్షుడు కొల్లోజు శ్రీకాంత్, టీయూడబ్ల్యూజే మండల మాజీ అధ్యక్షుడు కారంపూరి. మధు, గుండ్లపల్లి వెంకన్న, మూడ వెంకటాద్రి, జెల్ల సతీష్, అంతటి నాగరాజు, బండ నవీన్, తుమ్మ నాగరాజు రెడ్డి, దేశగోని సాయికుమార్, పెద్దబోయిన ఆనంద్ కుమార్, పల్లపు ప్రశాంత్ పాల్గొన్నారు.



## లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం),జనవరి 19:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని పలువురి లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సోమవారం రోజున పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, పేద మరియు మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక భారం తగ్గించేందుకు కళ్యాణ లక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు.కొత్తగా పెళ్లయిన ప్రతి అర్హత కలిగిన మహిళకు ప్రభుత్వం తరఫున ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందని,ఈ పథకం వల్ల వేలాది కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని అన్నారు.




## రిజర్వేషన్లతో ప్రణాళికలు తారుమారు

## - కొత్త నేతల రాకతో ఆశావహుల ఆందోళన



**కరీంనగర్, (క్రైమ్ మిర్రర్):** డివిజన్ల రిజర్వేషన్లతో పలువురు ఆశావహులు, నాయకుల భవిష్యత్ తారుమారైంది. నగరపాలక సంస్థ పరిధిలోని 66 డివిజన్లలో ఒక డివిజన్ ఎస్టీకి, ఏడు డివిజన్లు ఎస్సీలకు, 25 డివిజన్లు బీసీలకు, మిగిలిన 33 డివిజన్లు అన్ రిజర్వ్ చేశారు. వీటిలో 33 డివిజన్లు మహిళలకు కేటాయించారు. రిజర్వేషన్లు అనుకూలించని నాయకులు ఇతర డివిజన్ల నుంచి పోటీకి సిద్ధమవుతున్నారు. దీంతో ఏ డివిజన్‌లో ఎవరు పోటీకి వస్తారో తెలియని పరిస్థితి నెలకొంది.

**ఆశావహుల కష్టాలు**

చాలా కాలంగా మున్సిపల్ ఎన్నికల కోసం ఎదురుచూస్తూ డివిజన్లలో ప్రజలతో మమేకమై పోటీకి సిద్ధమవుతున్న నాయకులు, ఆశావహులు కొత్త నేతల రాకతో బెంబేలెత్తుతున్నారు. మరో రెండు, మూడు రోజుల్లోనే ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందని, ఫిబ్రవరి రెండవ వారంలో ఎన్నికలు జరుగుతాయని ప్రచారం జరుగుతుండడంతో ఆశావహులు టికెట్ల కోసం ఓవైపు, ఓటర్ల మద్దతు కూడగట్టేందుకు మరోవైపు తెల్లవారు జామున నుంచి రాత్రి వరకు తిరుగుతూనే ఉన్నారు. ఇప్పటికే ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి పోటీలో ఉంటున్నానని, ఆశీర్వదించాలని కోరుతూ కరపత్రాలను పంపిణీ చేస్తున్నారు. వివిధ పార్టీల నుంచి టికెట్లను ఆశిస్తున్న వారు టికెట్ ఇస్తారో లేక పారా చూట్ నాయకులకు అప్పగిస్తారో తెలియక అయోమయంలో కొట్టుమిట్టాడుతున్నారు. ఒకవేళ టికెట్ ఇవ్వకుంటే పార్టీ మారి వేరొక పార్టీ నుంచి టికెట్ తెచ్చుకుని బరిలో నిలిచేందుకు కొందరు ప్రయత్నిస్తుంటే మరికొందరు స్వతంత్రులుగా పోటీచేస్తే గెలుస్తామా లేదా లేక పోటీ నుంచి తప్పుకోవడమా అనే సంశయంలో కొట్టుమిట్టాడుతున్నారు. రిజర్వేషన్లు తమ తలరాతను మార్చేశాయని, చాలా కాలంగా డివిజన్లలో ప్రచారం చేసుకుని గెలుపు ధీమాతో ఉన్న తమకు అవకాశమే లేకుండా పోయిందని కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇతర డివిజన్లనుంచి వచ్చే నాయకులు టికెట్ల కేటాయింపులో ప్రభావం చూపుతారని మరికొందరు, మహిళా డివిజన్లలో వారి భార్యలను లేదా తల్లులను లేదా ఇతర కుటుంబ సభ్యులను కొందరు బరిలో నిలుపుతున్నప్పటికి ఫలితాలు ఎలా ఉంటాయోనని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికే కొందరు పార్టీ కండువాలను మార్చుకోగా మరికొందరు పార్టీలను మారేందుకు సిద్ధమవుతున్నారు. దీంతో రోజురోజుకు నగరంలో రాజకీయం వేడెక్కుతోంది.

## ఐద్వా జాతీయ మహాసభ ఈనెల 25 న హైదరాబాద్ లో నిర్వహిస్తున్న బహిరంగ సభకు మహిళలు వేలాదిగా తరలిరావాలి

- ఐద్వా మండల కార్యదర్శి కొండమడుగు నాగమణి పిలుపు



**భువనగిరి, జనవరి 19(క్రైమ్ మిర్రర్):** ఈనెల 25 నుండి 28 వరకు హైదరాబాద్ నగరంలో జరుగనున్న అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 14వ జాతీయ మహాసభల సందర్భంగా 25వ తేదీన నిర్వహించనున్న బహిరంగ సభలో మహిళలు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని ఐద్వా మండల కార్యదర్శి కొండమడుగు నాగమణి పిలుపునిచ్చారు. సోమవారం భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో ఐద్వా ఆల్ ఇండియా మహాసభల సందర్భంగా ఈనెల 25న హైదరాబాద్ లో నిర్వహిస్తున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ మహిళలతో కలిసి " పోస్టర్ " ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా నాగమణి పాల్గొని మాట్లాడుతూ బిజెపి మనువాద పాలనలో రోజురోజుకు మహిళలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు కొనసాగుతున్నాయని అన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులకు మద్యం, అశ్లీలత వంటి సామాజిక మాధ్యమాలే కారణమని పేర్కొన్నారు. ప్రభుత్వాలు వీటిని నిరోధించడంలో విఫలమయ్యాయని ఇప్పటికైనా గట్టి చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఐద్వా పోరాటాల ఫలితంగా మహిళలకు అనేక చట్టాలు, హక్కులు లభించాయని తెలిపారు. అయినప్పటికీ నేరాలు తగ్గకపోవడం తీవ్రమైన ఆందోళనకర విషయని వ్యాఖ్యానించారు. గృహ హింస చట్టం, ఆస్తి హక్కు చట్టం, మహిళలకు రిజర్వేషన్లు ఇవన్నీ ఐద్వా ఉద్యమాల ఫలితమేనని తెలిపారు. కానీ కేంద్రంలోని బిజెపి నేటికీ 33% మహిళా రిజర్వేషన్ చట్టం అమలులో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. ఇప్పటికైనా చట్టసభలలో మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. మహిళల అభ్యున్నతి కోసం భవిష్యత్ ఉద్యమాల కోసం నిర్వహిస్తున్న జాతీయ మహాసభల సందర్భంగా 25న జరగనున్న బహిరంగ సభకు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని జయప్రదం చేయాలని నాగమణి కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు బొల్లేపల్లి లీల, ఎదునూరి కళ్యాణి, నోముల జ్యోతి, ఆకుల హేమలత, యండి. నజీమా, బొల్లేపల్లి శ్రీలత, నారగోని సంజన, దేవరపల్లి లక్ష్మి , వంజరి వనజ , కొత్తపల్లి అనిత , గోగు నాగలక్ష్మి , నారగోని తులసమ్మ , కడమంచి లక్ష్మి , మానుపాటి సత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామిని దర్శించుకున్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ పల్లె శ్రీనివాస్ గౌడ్



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం),జనవరి 19:** శబరిమల సన్నిధానంలో శ్రీ అయ్యప్ప స్వామి వారిని సోమవారం రోజున దర్శనం చేసుకున్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ పల్లె శ్రీనివాస్ గౌడ్ మరియు సత్యం గురుస్వామి అయ్యప్ప సేవా సన్నిధానం గురు స్వాములు పాశికంటి సోమన్న, పడకంటి సందీప్,కావతారం సాయి కృష్ణ,చెన్న రాజేష్, మంచుకొండ వినోద్,అర్థం నవీన్ కుమార్,కన్నె స్వాములు చరణ్, మణికంఠ,సాకేత్ స్వామి మరియు సివిల్ స్వాములు సురేందర్ రెడ్డి,తిరుపతిరెడ్డి, మహేందర్ రెడ్డి,సంతోష్,సుదీర్, నరసింహ స్వాములు అయ్యప్ప స్వామివారిని దర్శనం చేసుకోవడం జరిగింది.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి

-మహిళలను కోటీశ్వరులను చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

-చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి

-మున్సిపల్ కమిషనర్ జి. వెంకట్రాంరెడ్డి



**చౌటుప్పల్.జనవరి 19. క్రైమ్ మిర్రర్ :** రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రుణ సహకారాన్ని స్వయం సహాయక సంఘాల మహిళలు సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా ఎదగాలని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు. సోమవారం చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని బి.ఆర్.కె ఫంక్షన్ హాల్ లో చౌటుప్పల్ స్వయం సహాయక మహిళా సంఘాలచే సమావేశం ఏర్పాటు కార్యక్రమమును నిర్వహించారు.ఈ సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రామిరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఉబ్బు వెంకటయ్య మాట్లాడుతూ... గత రెండు సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 591 మహిళ సంఘాలకు రూ.1,28,11,337 రూపాయలు వడ్డీ లేని రుణాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. అలాగే 451సంఘాలకు గాను 33 కోట్ల 25 లక్షల రూపాయలను వివిధ పథకాల ద్వారా వివిధ బ్యాంకుల నుండి రుణాలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనేదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.అనంతరం మున్సిపల్ కమిషనర్ జి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ...దమహిళలు ఋణాలు తీసుకొని స్వయం ఉపాధిని ఏర్పాటు చేసుకోవాలని, మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కమీషనర్ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో అతిధులుగా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఇంద్రసేనా రెడ్డి, డైరెక్టర్ నిరంజన్ రెడ్డి, మున్సిపల్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి, డి.అంజయ్య, శానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్, కవిత,టీఎంసీ, ఆర్పీలు, సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని మర్యాద పూర్వకంగా కలిసిన పోతిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ పాలకవర్గం



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం),జనవరి 19:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పోతిరెడ్డిపల్లి గ్రామం నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ సర్పంచ్ నాగుల సత్యనారాయణ యాదవ్,ఉప సర్పంచ్ మెట్టు లలిత,వార్డు మెంబర్లు ఇంద్రాల అంజయ్య, మక్తల మంగమ్మ,ఇంద్రాల రేణుక ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యని సోమవారం రోజున మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. గ్రామములో పలు అభివృద్ధి కార్యక్రమాలపై గ్రామపంచాయతీ లెటర్ ద్వారా ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోవడం జరిగింది. ప్రధానంగా బిక్కేరువాగుపై హై లెవల్ వంతెన నిర్మాణం, పారుపల్లి ఎక్స్ రోడ్డు వయా పోతిరెడ్డిపల్లి నుండి రహీంఖాన్ పేట వరకు బిటి రోడ్డు నిర్మాణము గురించి మరియు గ్రామపంచాయతీ నూతన భవనం గురించి ,బిసి కమ్యూనిటీ భవనము గురించి ,సిసి రోడ్ల నిర్మాణము అండర్ గ్రౌండ్ డ్రైనేజీ గురించి తెలియజేయడం జరిగింది.ఎమ్మెల్యే వీటిపై సానుకూలంగా స్పందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎడమ మోహన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నాగుల ఆనంద్ యాదవ్,ఐక్కు మల్లారెడ్డి,మెట్టు అంతిరెడ్డి, మంచోజు అమరేంద్ర చారి, కడకంచి కుమార్,తదితరులు పాల్గొన్నారు.



## కాకినాడ జిల్లాలోని 2 టౌన్ సీఐ అప్పల నాయుడుని మర్యాదపూర్వకంగా కలిసిన పిఎస్ఆర్ లా కళాశాల విద్యార్థులు

**కాకినాడ, జనవరి 19(క్రైమ్ మిర్రర్):** కాకినాడ జిల్లాలోని 2 టౌన్ పోలీస్ స్టేషన్, సిఐ అప్పల నాయుడు ని మర్యాదపూర్వకంగా కలిసిన పిఎస్ఆర్ లా కళాశాల విద్యార్థులు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం, ఆదికవి నన్నయ యూనివర్సిటీ, లా సిలబస్ లో భాగంగా, కాకినాడ 2 టౌన్ లో సీఐ అప్పల నాయుడు, ఎస్సై బుచ్చి బాబు,హెడ్ కానిస్టేబుల్ శేష రావు , విద్యార్థులకు, న్యాయ శాస్త్రానికి సంబంధించిన పలు, సైబర్ నేరాలపై, కీలక అంశాల మీద అవగాహన కల్పించినందుకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయ కళాశాల విద్యార్థులు, శ్రీ మహాలక్ష్మి, యజ్ఞ చంద్రిక, బాలు తదితరులు పాల్గొన్నారు.



# మహిళల ఆర్థిక స్వావలంబనే ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం
- మంత్రి వాకిటి శ్రీహరి
- ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న

**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి వనపర్తి:** వనపర్తి పట్టణంలోని స్థానిక దాచా లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో మహిళలకు వడ్డీ లేని రుణాలతో పాటు, ఇందిరమ్మ చీరల పంపిణీ చేసేందుకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అధ్యక్షతన ఇందిర మహిళా శక్తి సంబరాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతోపాటు రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వనపర్తి పట్టణంలో మహిళలకు ఇందిరా మహిళా శక్తి లో భాగంగా ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. అదేవిధంగా 2023-24, 2024-25 కి సంబంధించి 529 సంఘాలకు గానూ రూ. 1.60 కోట్ల వడ్డీ లేని రుణాలను మంజూరు చేసారు. ఈ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో రెండేళ్ల కిందట కొలువుదీరిన ప్రజా ప్రభుత్వం మహిళా సంక్షేమానికి మొదటి ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. ప్రజా ప్రభుత్వం కొలువుదీరిన డిసెంబర్ 9న మొదటి సంతకం మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం ఫైల్ మీద చేయడం జరిగిందన్నారు. ఇప్పుడు ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళలకు సారె పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఎన్ని ఇబ్బందుల్లో ఉన్నా .. ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని చెప్పారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న చీరలు వారి ఆత్మ గౌరవానికి ప్రతీకగా నిలుస్తున్నాయని చెప్పారు. మహిళా సంఘం సభ్యులకు ప్రతి ఒక్కరికి ఈ చీరలు చేరుతాయని తెలిపారు. 18 సంవత్సరాల వయస్సు దాటిన ప్రతి మహిళా సంఘం సభ్యులకు ఉచితంగా ఒక చీర ఇవ్వనున్నట్లు చెప్పారు. మహిళకు ఇస్తున్న చీరలు చాలా నాణ్యమైనవని, రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని సంకల్పంతో నేడు రాష్ట్రంలో అన్ని స్వయం సహాయక బృందాలకు వడ్డీ లేకుండా రుణాలు ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మహిళలు ఆర్థికంగా బలంగా ఉంటేనే రాష్ట్ర ప్రగతి సాధ్యమవుతుందని నమ్మిన సీఎం రేవంత్ రెడ్డి నేడు మహిళల ఉన్నతి కోసం ఎన్నో కార్యక్రమాలను తీసుకువస్తున్నారన్నారు. నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మించి పేదవారి పిల్లలు సైతం ఉన్నత విద్య అభ్యసించాలని సకల సౌకర్యాలతో ఉన్నత వర్గాల పిల్లలు చదివే స్థాయి విద్యను అందజేయనుందని తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి మాట్లాడుతూ గతంలో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో మహిళలకు పావలా వడ్డీ రుణాన్ని తీసుకువచ్చారని, ఇప్పుడు ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో మహిళలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. కోటి మంది మహిళల్ని కోటీశ్వరులను చేయడమే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన



తర్వాత ప్రజావాణి కార్యక్రమం ద్వారా 75% సమస్యలను తీర్చగలిగామని చెప్పారు. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కోటి మంది మహిళలని కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో పాటు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, స్వయం సహాయక బృందాలకు వడ్డీ లేని రుణాలు, రూ. 500 కే గ్యాస్ సిలిండర్ వంటి ఎన్నో కార్యక్రమాలు అమలు చేశామన్నారు. నేడు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలను సమకూర్చే ఉన్నత బాధ్యతలను మహిళలకు అప్పచెప్పమన్నారు. అంతేకాకుండా స్వయం సహాయక బృందాల ద్వారా మహిళలు బస్సులను కొని ఆర్టీసీలో పెట్టడమె కాకుండా, స్వయంగా పెట్రోల్ పంపు లను సైతం ప్రారంభిస్తున్నారన్నారు. వనపర్తి లో రూ. 5 కోట్లతో మహిళా సంఘాలకు భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. వనపర్తి పట్టణంలో 60 కోట్ల రూపాయలతో గల్లి గల్లీలో సిసి రోడ్ల నిర్మాణంతో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేదలకు ఆరోగ్య సేవలను రూ. 5 లక్షల నుండి రూ. 10 లక్షలకు పెంచామన్నారు. రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలకు బ్యాంకుల్లో పిలిచి మరి రుణాలు ఇస్తున్నారని తెలిపారు. మహిళల కోసం అత్యధిక సంక్షేమ పథకాలను కార్యక్రమాలను ప్రవేశపెట్టిన ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని కొనియాడారు. ఇల్లు లేని ప్రతి ఒక్క నిరుపేద మహిళ పేరుమీద ఇందిరమ్మ ఇల్లు ప్రభుత్వం మంజూరు చేస్తుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బలోపేతం అవ్వాలని లక్ష్యంతో వనపర్తి లో రూ. 1.60 కోట్ల వడ్డీ లేని రుణాలను ఈరోజు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈరోజు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళలు ఇందిరమ్మ క్యాంటీన్లతోపాటు, ఇతర వ్యాపార రంగాల్లో ముందుకెళ్తున్నారన్నారు. ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా నేడు వనపర్తి పురపాలికలో ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ పుట్టపాకల మహేష్ మాజీ కౌన్సిలర్ నందిమల్ల భువనేశ్వరి మహిళా నాయకురాలు ధనలక్ష్మి ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# కొత్త సర్పంచులకు 'పాలనా' పాఠాలు

- నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామాల్లో బాధ్యతాయుతంగా మేలగాలి ప్రజల సమస్యలు తీర్చడమే లక్ష్యంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.

**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి వనపర్తి:** వనపర్తి మండలం రాజపేట శివారులో ఉన్న వైటీసీ భవనంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు 5 రోజుల శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ముందుగా కలెక్టర్ నూతనంగా ఎన్నికైన సర్పంచులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సర్పంచులకు కలెక్టర్ శిక్షణ సామాగ్రిని పంపిణీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామాల్లో బాధ్యతాయుతంగా మెలిగి ప్రజల సమస్యలు తీర్చడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. సర్పంచులకు తమ విధులు బాధ్యతలపై అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ శిక్షణ శిబిరాన్ని సర్పంచులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పంచాయతీరాజ్ చట్టంలో ఉన్న అన్ని కీలక అంశాలను సర్పంచులు శిక్షణలో తెలుసుకోవాలని సర్పంచులకు ఐదు సంవత్సరాల పదవీకాలం ఉంటుందని, ఈ ఐదు సంవత్సరాలు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. సర్పంచులందరూ తమ విధుల్ని తెలుసుకొని సమర్థవంతంగా పనిచేయాలని తెలియజేశారు. గ్రామాల అభివృద్ధి కోసం తాను సర్పంచులకు ఎప్పుడు సహకరిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ శిక్షణ శిబిరంలో భాగంగా ఇదివరకు సర్పంచ్ గా పనిచేసిన అనుభవం ఉన్న వారితో కొంతసేపు నూతన సర్పంచులకు అనుభవాలను పంచుకునే విధంగా అవకాశం కల్పించాలన్నారు. గతంలో వారు సర్పంచులుగా ఉన్న సమయంలో చేసిన మంచి పనుల గురించి, విధుల పట్ల వారికున్న అవగాహన గురించి తోటి వారితో పంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీపీ ఓ తరుణ్, డిఎల్పిఓ రఘునాథ్, ఎంపీడీవోలు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు

- కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి, జనవరి 19 (క్రైమ్ మిర్రర్):** ఆధ్యాత్మిక చింతనకు ఆలయాలు ప్రశాంత నిలయాలు అని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. నియోజకవర్గ పరిధిలో గల కెపిహెచ్బి రోడ్ నెంబర్ 3 లో ఉన్న శ్రీ కామాక్షి సమేత ఏకాంబేశ్వర ఆలయంలో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రత్యేక పూజలు చేశారు. మాఘమాసం మొదటిరోజు శివదీక్ష స్వాములకు అన్నప్రసాద కార్యక్రమం టిఆరచవతీతీచస్ నాయకుడు పులి మురళి సహాయ సహకారాలతో ప్రారంభమైంది. అన్న ప్రసాద కార్యక్రమం సందర్భంగా ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేసి శివదీక్ష భక్తులకు అన్న ప్రసాదం ప్రారంభించారు. ఈ పూజా కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, బిల్డర్ పులి మురళి, బిఆరచవతీతీచస్ యువ నాయకులు పాతూరి గోపి, సాయి, శ్రీనివాస్, రాజేష్ రాయ్, వట్టి ఉపేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు రవీందర్ రెడ్డి, నాగిరెడ్డి, శివదీక్ష స్వాములు పాల్గొన్నారు.



# గ్రామ సర్పంచులు రాజకీయాలకు అతీతంగా ఉండాలి

- శిక్షణలో జయశంకర్ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్ ప్రతినిధి:** జయశంకర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం నూతన సర్పంచుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ..ఈ శిక్షణ కార్యక్రమం 5 రోజులపాటు శిక్షణ కార్యక్రమం జరుగుతుందని ఈ శిక్షణ కార్యక్రమంలో సర్పంచులు పంచాయతీ చట్టాలపై పూర్తి అవగాహన చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..పంచాయతీ రాజ్ చట్టంలోని గ్రామ పాలన విధులు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు, ఆర్థిక నిర్వహణ, గ్రామాభివృద్ధి పథకాలు వంటి విపత్తుల సమయంలో సర్పంచ్ ల పాత్ర, డిజిటల్ సైన్, ఆదర్శ గ్రామపంచాయతీ ల నిర్మాణం తదితర అంశాలపై సర్పంచ్?ల బాధ్యతలపై అవగాహన కల్పించడం జరుగుతుందని కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. పంచాయతీ రాజ్ చట్టంలోని ప్రతీ అంశాన్ని సర్పంచులు అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్య, వైద్యం నిరుపేదలకు అందేలా సర్పంచ్ లు కృషి చేయాలన్నారు.





## లారీ డ్రైవర్స్ కి న్యాయం చేసిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి

**కుత్బుల్లాపూర్, జనవరి 19 (క్రైమ్ మిర్రర్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దుండిగల్ మండల్ లో బౌరంపేట్ లోని రెడీమిక్స్ లారీ ఓనర్ అశోక్ దగ్గర డ్రైవర్ గా యువరాజ్, హెల్పర్స్ హిమాన్షు, సమీర్, అనే కార్మికులు గత కొన్ని సంవత్సరాలుగా ముగ్గురు పని చేస్తున్నారు. డ్రైవర్, యువరాజుకు హిమాన్షు, సమీర్, కొన్ని అనివార్య కారణాలవల్ల ముగ్గురికి ప్రతినెల వేతనాలు సమయానికి ఇవ్వకపోవడం వలన విధులకు వెళ్లడం మానేశారు. ఓనర్ అశోక్, ముగ్గురికి కలిపి జులై నెల వేతనం మొత్తం డ్రైవర్ యువరాజ్ కి, 22000/-హెల్పర్ హిమాన్షు, 12000/- సమీర్ 12000/- మొత్తం ముగ్గురుకి కలిపి నలపై ఆరు వేల,46000/- రూపాయలు ఇవ్వాల్సి ఉండగా ఇవ్వకుండా దుర్భాషలాడి డ్రైవర్, హెల్పర్స్ ని బెదిరించి పంపించేవాడు. వాళ్లకు ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి డ్రైవర్ల ద్వారా తెలుసుకొని బి ఆర్ టి యు రాష్ట్ర కార్మిక నాయకుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి అతని గురించి తెలుసుకొని రవి కార్యాలయం వద్దకు వెళ్లి, యువరాజ్, హిమాన్షు, సమీర్, జరిగిన అన్యాయం చెప్పుకున్నారు. ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవి హుటాహుటిన రెడీమిక్స్ లారీ ఓనర్ అశోక్ దగ్గరికి వెళ్లి ఈ ముగ్గురు కార్మికులకు రావలసిన జులై నెల వేత్తనం గురించి మాట్లాడి, డ్రైవర్ యువరాజ్,22000/- హిమాన్షు 12000/- సమీర్ 12000/- ముగ్గురు కలిపి మొత్తం 46000/- వేల రూపాయలు ఇప్పించాడు. డ్రైవర్ యువరాజ్, హిమాన్షు, సమీర్, మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## వెయిట్ లిఫ్టర్ ని సన్మానించిన కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

**బాలానగర్, జనవరి 19 (క్రైమ్ మిర్రర్) :** ఈనెల 13 న ఫరీదాబాద్ లో జరిగిన 34 వ జాతీయ బెంచ్ ప్రెస్ ఛాంపియన్ షిప్ లో కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతే నగర్ డివిజన్ కి చెందిన సీపీ మిశ్రా మాస్టర్ 2 లో 66 కేజీ కేటగిరిలో బ్రాంజ్ మెడల్ సాధించినందుకు కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ కార్యాలయంలో మిశ్ర ని సన్మానించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ బిఆరచవతీతీచస్ పార్టీ హయంలో ఏర్పాటుచేసిన జిహెచచవతీతీచంసి జిమ్ లో శిక్షణ పొంది యువకులతో పాటు సీనియర్లు కూడా ఈ విధంగా మెడళ్ళు సాధించడం ఫతే నగర్ కే గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.



# రేవంత్ అహంకారి, అజ్ఞాని, అబద్ధాల కోరువి.

- సీఎం రేవంత్ కి మానసిక వైఖల్యం వచ్చిందేమో అని అనుమానంగా ఉంది
- బి.ఆర్.ఎస్ పార్టీతో పెట్టుకున్న మహామహులు మట్టికొట్టుకుపోయారు.
- జిల్లాల జోలికొస్తే ప్రజలు నాలుకలు కోస్తారు. మాజీ మంత్రి సింగిరెడ్డి. నిరంజన్ రెడ్డి

**వనపర్తి క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** వనపర్తి జిల్లా కేంద్రం లో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి స్వగృహంలో బి.ఆర్.ఎస్ ముఖ్యనాయకులతో కలసి పత్రికా సమావేశం నిర్వహించారు.కాంగ్రెస్? ప్రభుత్వానికి రేవంత్?రెడ్డి నాయకుడని, ఆయన తన అజ్ఞానాన్ని కప్పి పుచ్చుకునేందుకే బీఆర్?ఎస్? నేతలను తిడుతున్నారని మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు.బి.ఆర్.ఎస్ పార్టీ దిమ్మెలు కూల్చండి అని పిలుపునివ్వడం సంఘవిద్రోహ శక్తులు చేసే పని వెంటనే కేసు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రికి చట్టం తెలియకపోవచ్చు.ఆయన ఇష్టం ఉన్నట్లు మాట్లాడితే నడవదు. ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు నేరపూరితమైనవి.అహంకారపు మాటలు. సీఎం పదవీకి కళంకం తెచ్చే విధంగా మాట్లాడుతున్నారు. హామీల అమలు చేయమంటే ఓడగొట్టిన,నడుము ఇరగ్గొట్టిన అని మాట్లాడుతున్నాడు.దేశంలో అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్ అడ్రస్ లేదు. అని గుర్తు పెట్టుకో దేశంలో రెండు మూడు సార్లు వరుసగా ఓడిపోయింది కాంగ్రెస్ పార్టీ. సీఎం రేవంత్ కి మానసిక వైఖల్యం వచ్చిందేమో అని అనుమానం ఉంది. పది మంది కాంగ్రెస్ లో చేరారు అని లోకమంతా తెలిసిన విషయమే వారిని రాజీనామా చేయించి పోటీ చేయించండి అన్నారు మేము కట్టిన వాటికి రిబ్బన్ లు కట్ చేస్తున్నారు.రెండు జాతీయ పార్టీలను తట్టుకొని రెండు సార్లు గెలిచి,మూడోసారి 1.8% ఓట్ల తేడాతో ఓడిపోయినం.ముప్పై ఏండ్లలో కాంగ్రెస్, టీడీపీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం కోసం పెట్టిన 2700 వేల కోట్లు మాత్రమే.రెండున్నర ఏండ్ల కాలంలో మూడున్నర వేల కోట్లు ఖర్చు పెట్టీ నీళ్ళు ఇచ్చినాం.పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు కు 32000 కోట్ల విలువైన పనులు పూర్తి చేసినం. 27000 కోట్లు బిల్లులు కెసిఆర్ ప్రభుత్వం ఇచ్చింది అని తెలిపారు.కాంగ్రెస్ ఐదువేల కోట్ల రూపాయల బిల్లులు మాత్రమే ఇచ్చింది.కాంగ్రెస్ ప్రభుత్వం పనులు మాత్రం చేయడం లేదు అని అన్నారు.కాంగ్రెస్ కు వ్యతిరేకంగా పుట్టిన పార్టీ టీడీపీ తెలంగాణ ప్రజల పక్షాన నిలవలేదు కాబట్టే ఇక్కడ కనుమరుగు అయింది అని తెలిపారు.నిన్న జరిగిన క్యాబినెట్ మీటింగ్ లో రైతు భరోసా గురించి మాట్లాడలేదు.యాసంగి స్టార్ట్ అయి నెల రోజులు అయింది.శాటిలైట్ సర్వే పేరుతో ఎగ్గొట్టే ప్రయత్నం ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి చేస్తున్నారు.బోనస్ కొంతమందికి ఇచ్చి ఎగ్గొట్టారు.ప్రజలకు ఇది అర్థం అయినపుడు ఇవేవీ కాపాడలేవు అని అన్నారు.జిల్లాలు ఏర్పడి పదో సంవత్సరం నడుస్తుంది.పాలన ప్రజలకు చేరువైంది ప్రజలు అలవాటు పడ్డారు. మన కలెక్టరేట్ లు ఉన్నట్లు ఇతర రాష్ట్రలో సచివాలయాలు కూడా లేవు.జిల్లాలు ఎట్లా తీసేస్తావ్ అని చిన్నా రెడ్డి మాట్లాడాలి కదా? సీఎం వనపర్తి పేరు పెట్టీ మాట్లాడితే క్యాబినెట్ లో ఉండి మాట్లాడకపోతే ఎలా? పార్టీ లకు అతీతంగా ప్రజలు ఆందోళన చేస్తారు అని గుర్తు పెట్టుకో. కూలగొట్టుడు ఎవరైనాచేస్తారు..కట్టడం నేర్చుకోవాలి. భవిష్యత్తు తెలంగాణ కోసం గొప్ప నిర్మాణాలు చేయడానికి నీకు విజన్ లేదు. ఎన్నికల్లో ప్రచారంలో జిల్లాలు తీసేస్తా అని చెప్పినవా. ప్రజలు నాలుకలు కోస్తారు జిల్లాల జోలికి వస్తే.మీ బుద్ధి లేని ఆలోచనలు విరమించుకోండి. ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు దెబ్బతింటాయి. ప్రజలు అర్థం చేసుకోవాలి చాలా గంభీరమైన విషయం. మున్సిపల్ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే జిల్లాల రద్దుకు అధికారం ఇచ్చినట్లేనని ప్రజలు ఆలోచించి తీర్పు ఇవ్వాలని అన్నారు. ఈ సమావేశములో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ మాజీ చైర్మన్లు బి.లక్ష్మయ్య,రమేష్ గౌడ్,కరుణశ్రీ జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,మాజీ జెడ్.పి.టి. సిలు రఘుపతిరెడ్డి, భీమన్న, మాజీ ఎం.పి.పి కృష్ణా నాయక్, జగదీశ్వర్ రెడ్డి, కురుమూర్తి యాదవ్, గంధం. పరంజ్యోతి, కె.మాణిక్యం, వేణుగోపాల్, గులాం ఖాదర్ ఖాన్, బొబ్బిలి ప్రేమ్ కుమార్, నాగమ్మ,జ్యోతి, సయ్యద్.జమీల్, ఇమ్రాన్, జోహెబ్ హుస్సేన్, చిట్యాల. రాము, మంద.రాము, నందిమల్ల.సుబ్బు, అలీమ్, తదితరులు ఉన్నారు.

# స్వర్గీయులైన కుమారుడి సమాధి వద్ద తల్లితండ్రుల ఘన నివాళులు

- కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు జరిపిన తల్లితండ్రులు
- వేడుకల్లో పాల్గొన్న గ్రామస్తులు, బంధుమిత్రులు



**క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్ ప్రతినిధి:** చనిపోయిన కుమారుడి పుట్టినరోజును జరుపుకోవడానికి అతని సమాధిని సందర్శించి పువ్వులు, కొవ్వొత్తులతో అలంకరించడం, కుటుంబంతో కలిసి అతనికి ఇష్టమైన పనులు చేయడం, స్వచ్ఛంద సేవ చేయడం వంటి కార్యక్రమాలు జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండలం అంబట్ పల్లి గ్రామంలో జరిగింది. స్వర్గీయులైన పట్టి మధుసూదన్ తండ్రి తల్లిదండ్రులు తమ కుమారుడి సమాధి వద్ద సోమవారం ఘనంగా నివాళులర్పించడం జరిగింది. సమాధి వద్దకు వెళ్లి పువ్వులు, కొవ్వొత్తులు, అతని ఇష్టమైన చిన్న వస్తువులను ఉంచి గ్రామస్తులు మిత్రులు బంధువుల సమక్షంలో కేట్ కట్ చేసి వారి జ్ఞాపకాలకు గుర్తు చేసుకున్నారు. అనంతరం అతనికి ఇష్టమైన స్వచ్ఛంద సంస్థకు విరాళం ఇవ్వడం లేదా అక్కడ సేవ చేయడం మంచి



మార్గం భావించిన పట్టి మధుసూదన్ తల్లితండ్రులు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆరచవతీతీచస్ మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాస్ రావు, బీఆరచవతీతీచస్ మండల ప్రధాన కార్యదర్శి గోల్కొండ కిరణ్, సింగిల్ విండో డైరెక్టర్ లింగంపల్లి మాధవ్ రావు, సీనియర్ బీఆరచవతీతీచస్ నాయకులు బొంపెల్లి సత్యనారాయణ గ్రామ కార్యదర్శి రమేష్, గ్రామస్తులు మరియూ బంధుమిత్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చిన్న ప్రాయంలో పదునైన వ్యూహంతో గొప్ప గొప్ప విజయాలు సాధించిన షేక్ షాజ్వా

చిన్నారిని అభినందించిన ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, జనవరి 19 (క్రైమ్ మిర్రర్) :** తన ఎత్తుగడలతో పావులను కూడా పరుగెత్తిస్తోంది.... ప్రత్యర్థులకు ఓటమి భయాన్ని చూపుతోంది... చివరకు గేమ్ చేంజర్ గా నిలుస్తోంది. తనే చిన్నారి షేక్ షాజ్వా, ప్రాయం ఆరు సంవత్సరాలు (6), కానీ చెస్ పావులతో ఆడుకోవడంలో వయస్సుకు మించిన మహా మేధావి. వివరాల్లోకి వెళితే కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం సర్కిల్, జగద్గిరిగుట్ట డివిజన్ భూదేవి హిల్స్ లో నివాసం ఉంటూ ప్రైవేటు ఉద్యోగం చేసుకుంటూ జీవనం కొనసాగించే షేక్ సాజిద్, షేక్ ఖోరీ ల కూతురు షేక్ షాజ్వా (6) సికింద్రాబాద్ లోని సెయింట్ ఆన్స్ స్కూల్ లో యూకేజీ చదువుతోంది. చిన్నప్పటి నుంచి చెస్ ఆటపై ఉన్న ఆసక్తితో మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో తన ప్రతిభను చూపుతూ సుమారు 80 మెడల్స్ గెలిచి అందరినీ ఔరా అనిపించింది. ఇటీవల అస్సాం లో ఆల్ అస్సాం చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 14వ జాతీయ స్కూల్ (అండర్ -7) ఛాంపియన్ షిప్ 2025 లో పాల్గొని గెలిచి తెలంగాణ రాష్ట్ర స్థాయిలో టాపర్ గాను, జాతీయ స్థాయిలో 9వ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా సోమవారం చింతల్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో డివిజన్ మైనార్టీ నాయకులు షేక్ సాజిద్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని చెస్ ఛాంపియన్ షేక్ షాజ్వా కుటుంబ సభ్యులు మర్యాదపూర్వకంగా కలువగా లిటిల్ ఛాంపియన్ షేక్ షాజ్వా ను ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే



కెపి.వివేకానంద్ చిన్నారి షేక్ షాజ్వా ను అభినందిస్తూ రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలను సాధించాలని ఆశీర్వదించారు. చెస్ క్రీడా పోటీల్లో షేక్ షాజ్వా మరింత ఉత్తమ ఫలితాలను సాధించాలని, చిన్నారి షేక్ షాజ్వా ఉజ్వల భవిష్యత్తుకు నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. ఇదిలా ఉండగా రానున్న రోజుల్లో తన మేధాశక్తిని, క్రీడా నైపుణ్యాన్ని మరింత పెంపొందించుకుంటూ యంగ్ గ్రాండ్ మాస్టర్ గా గెలవాలన్నదే తన లక్ష్యమని షేక్ షాజ్వా ఎమ్మెల్యే కి తెలియజేశారు.

# రోడ్డు భద్రత అనేది ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలి: ఖమ్మం రూరల్ ఏసీపీ

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** రోడ్డు భద్రత అనేది ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకున్నప్పుడే రోడ్డు ప్రమాదాలు నియంత్రణలో ఉంటాయని ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి తెలిపారు. రోడ్డు ప్రమాదాల కారణంగా జరుగుతున్న ప్రాణనష్టాన్ని తగ్గించి, ప్రతి ప్రయాణికుడు సురక్షితంగా గమ్యానికి చేరాలనే ఉద్దేశంతో తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన'అరైవ్ అలైవ్' అనే ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఖమ్మం రూరల్ మండలంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలపై పోలీస్ శాఖ దృష్టి ప్రస్తుతం జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గణాంకాలను పరిశీలిస్తే, ఎక్కువ శాతం ప్రమాదాలు మానవ నిర్లక్ష్యం వల్లే జరుగుతున్నాయని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం, హెల్మెట్, సీటుబెల్ట్ వాడకంలో అలసత్వం వంటి కారణాలే ప్రమాదాలకు ప్రధాన కారణాలన్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు శిక్షలతో పాటు అవగాహన అత్యంత అవసరమని భావించి 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని రూపొందించామని చెప్పారు. పది రోజుల ప్రణాళికతో కార్యాచరణ ఈ అవగాహన కార్యక్రమాన్ని ఒకటి రెండు రోజులకు పరిమితం చేయకుండా, పది రోజులపాటు నిరంతరంగా నిర్వహించేలా ప్రణాళిక రూపొందించామని వివరించారు. గ్రామాలు, పట్టణాలు, మండల కేంద్రాలు, జాతీయ రహదారులు, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్లు, ఆసుపత్రులు, పరిశ్రమలు, మార్కెట్ ప్రాంతాలు, దేవాలయాలు, ప్రార్థనా మందిరాలు, ఫంక్షన్ హాళ్లు వంటి చోట్ల ప్రజలను నేరుగా కలుసుకుని అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. విద్యార్థులు, యువతే మార్పుకు నాంది రోడ్డు భద్రతపై యువతలో చైతన్యం వస్తే సమాజం మొత్తం మారుతుందన్న నమ్మకంతో విద్యార్థులు, యువకులపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నామని తెలిపారు. పాఠశాల, కళాశాల విద్యార్థులతో సమావేశాలు నిర్వహిస్తూ, రోడ్డు భద్రత నిబంధనలు, బాధ్యతాయుతమైన డ్రైవింగ్ ప్రాముఖ్యతను వివరించామని చెప్పారు. భవిష్యత్తులో వాహనాలు నడిపే వారే ఈ యువత కావడంతో, ఇప్పుడే అవగాహన కల్పించడం ఎంతో అవసరమని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటూనే, అవగాహన ద్వారా మార్పు తీసుకురావాలని పోలీస్ శాఖ లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడిపి పట్టుబడితే జైలు శిక్ష, జరిమానాలు తప్పవని, ప్రాణాలకు విలువ కట్టలేమని ప్రజలు గ్రహించాలని ఆయన అన్నారు. 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల్లో మరణించిన వారి కుటుంబ సభ్యులతో, గాయపడిన బాధితులతో నేరుగా మాట్లాడుతున్నామని తెలిపారు. వారి అనుభవాలు, బాధలు వింటే ఎవరి హృదయమైనా కదిలిపోతుందని, ఇది ప్రజల్లో ఆలోచన మార్పుకు దోహదపడుతుందని చెప్పారు. ఈ ప్రత్యక్ష సంభాషణల ద్వారా ప్రజల్లో బాధ్యత భావం పెరుగుతోందని ఆయన పేర్కొన్నారు. అన్ని వర్గాల భాగస్వామ్యంతోనే విజయం ఈ కార్యక్రమంలో పోలీసులు మాత్రమే కాకుండా మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, పరిశ్రమల యాజమాన్యాలు, డ్రైవర్లు, రైతులు, వ్యాపారులు, మత పెద్దలు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు అందరూ భాగస్వాములుగా ఉండాలని కోరారు. రోడ్డు భద్రత అనేది పోలీసుల ఒక్కరి బాధ్యత కాదని, సమాజం మొత్తంగా ముందుకు వస్తేనే ప్రమాదాలను తగ్గించగలమని అన్నారు. 'అరైవ్ అలైవ్' ఒక ఉద్యమంగా మారాలి ఈ కార్యక్రమాన్ని కేవలం ఒక అవగాహన కార్యక్రమంగా కాకుండా, ప్రజా ఉద్యమంగా మార్చాలన్నదే పోలీస్ శాఖ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రతి వ్యక్తి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, ఇతరులను కూడా ప్రోత్సహిస్తేనే నిజమైన మార్పు సాధ్యమవుతుందని అన్నారు.





# అనుమతులు లేని ప్రైవేట్ ఆసుపత్రులు మరియూ క్లినిక్ లపై కఠిన చర్యలు : జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్, రిజిస్ట్రేషన్ అథారిటీ కమిటీ అధికారులతో సమీక్ష సమావేశం

ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్మించాలి, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ తప్పనిసరిగా తీసుకోవాలి : కలెక్టర్

**క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్ ప్రతినిధి:** జిల్లాలో అనుమతులు లేకుండా ప్రైవేట్ ఆసుపత్రులు నిర్వహించరాదని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్, రిజిస్ట్రేషన్ అథారిటీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాల్లో అనుమతులు లేకుండా ఎలాంటి ప్రైవేటు ఆసుపత్రులు, క్లినిక్ లు నిర్వహించరాదని తెలిపారు. కొత్తగా ఏర్పాటు చేసే ఆస్పత్రులకు ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్మించాలని, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటిస్తేనే అనుమతులు ఇవ్వాలన్నారు. కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) మార్గదర్శకాల ప్రకారం బయో మెడికల్ వేస్ట్ చార్జీలను ఆసుపత్రుల వద్ద తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వైద్య సేవల నిమిత్తం ఆసుపత్రులు, క్లినిక్ లకు వచ్చే రోగులకు వ్రాసే చీటీలో కాంపోజిషన్ తో పాటు మందుల వివరాలు అర్థమయ్యేలా రాయాలన్నారు. వైద్య సేవల రుసుము తెలిసేలా చార్జీల పట్టిక ప్రదర్శించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, అదనపు ఎస్పీ నరేష్ కుమార్ డీఎంహెచ్ఓ డా మధుసూదన్, డిప్యూటీ డీఎంహెచ్ఓ డా శ్రీదేవి, ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ కిరణ్, డెమో శ్రీదేవి మరియూ తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాల కల్పనలో లోపాలు, అభివృద్ధి పనుల్లో జాప్యం

ఫతేనగర్?లో కార్పొరేటర్ వైఫల్యాలపై నిరసన -- దిష్టి బొమ్మ దహనం



**బాలానగర్, జనవరి 19 (క్రైమ్ మిర్రర్) :** ఎలా ఉందో ఫతేనగర్ అలానే ఉంది ఫతేనగర్" అనే నినాదంతో ప్రజా సమస్యలపై ముందుకు సాగుతున్న బీజేపీ నాయకుడు కంచి మహేందర్ నాయకత్వంలో ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ వైఫల్యాలకు నిరసనగా దిష్టి బొమ్మ దహనం కార్యక్రమం నిర్వహించారు. ఫతేనగర్?లో నెలకొన్న మౌలిక సదుపాయాల లోపాలు, అభివృద్ధి పనులలో నిర్లక్ష్యం, ప్రజా సమస్యలపై కార్పొరేటర్ స్పందించకపోవడాన్ని నిరసిస్తూ ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కంచి మహేందర్ మాట్లాడుతూ ఫతేనగర్ అభివృద్ధి విషయంలో పాలకుల వైఫల్యాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని విమర్శించారు. ప్రజల సమస్యలపై ప్రశ్నించే గొంతుకగా తాము నిరంతరం పోరాటం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కార్యకర్తలు బాలేష్, శివ, ప్రమోద్, సురేష్, ఉష, రేవప, అరవింద్, రవి, రమేష్, గుప్తా, నాగేష్, దుర్గాప్రసాద్, వినీత్, దినేష్, రాకేష్, రఘు, శ్రీనివాస్, దశరథ్?తో పాటు పలువురు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు. ఫతేనగర్ ప్రజల సమస్యల పరిష్కారానికి పోరాటం మరింత ఉధృతం చేస్తామని బీజేపీ నాయకులు ఈ సందర్భంగా వెల్లడించారు.

# ప్రజా సమస్యలే పరిష్కారం, అభివృద్దే లక్ష్యం

**దత్తాత్రయ కాలనీ ప్రజా సమస్యలపై పాదయాత్ర చేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్**

**కూకట్ పల్లి, జనవరి 19 (క్రైమ్ మిర్రర్) :** ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అభివృద్ధి లక్ష్యంగా ముందుకెళ్తున్నామని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, అల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని దత్తాత్రయ కాలనీ లో నెలకొన్న పలు సమస్యల పరిష్కారానికి, చేపట్టవల్సిన పలు అభివృద్ధి పనుల పై డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జిహెచచవతీతీచంసి అధికారులు, కాలనీ వాసులతో కలిసి సోమవారం పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాలనీలో పెండింగ్ అభివృద్ధి పనులకు సంబంధించిన వినతి పత్రాలను కాలనీ వాసులు కార్పొరేటర్ కి అందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ దత్తాత్రయ కాలనీలో దాదాపు తొంబై% అభివృద్ధి పనులు పూర్తైనట్లు కాలనీ వాసులే చెప్పడం సంతోషంచదగ్గ విషయం అని అన్నారు. డివిజన్ సమగ్ర అభివృద్దే ధ్యేయంగా ముందుకు వెళుతున్నాం అని, దశల వారిగా అభివృద్ధి పనులు చేపడుతామని, కాలనీలో పెండింగ్లో ఉండి అసంపూర్తిగా మిగిలిన పనులను త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కాలనీ వాసులు తన దృష్టికి తీసుకువచ్చిన రోడ్లు, డ్రైనేజీ, త్రాగు నీరు, వీధి దీపాలు, పారిశుద్యం వంటి పెండింగ్ ఉన్న సమస్యలను శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పిఏసి చైర్మన్ అరేకపూడి గాంధీ దృష్టికి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి త్వరలో పరిష్కరిస్తామని అన్నారు. అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని అన్నారు. అదేవిధంగా కాలనీ వాసులు అందరూ కలిసి కాలనీ అభివృద్ధి లో



భాగస్వాములు కావాలని, కాలనీ వాసులందరి సమిష్టి కృషి తో ఆదర్శవంతమైన కాలనీగా తీర్చిదిద్దుతామని తెలియచేసారు. కాలనీలోని ఒక గల్లీలో మంజీరా నీటీలో డ్రైనేజీ నీరు కలిసి త్రాగునీరు కలుషితం అవ్వతుందని కాలనీ మహిళలు సమస్యను కార్పొరేటర్ దృష్టికి తీసుకురగా కార్పొరేటర్ వెంటనే సంబంధిత అధికారులను ఆదేశించి సమస్యను త్వరలో పరిష్కరించి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా త్రాగునీరు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, భాస్కర్ రెడ్డి, గోపాల్, జగదీష్, సత్యనారాయణ, వెంకటేష్ గౌడ్, వీరేషం, అశోక్, నాగభూషణం, కృపాకర్ గౌడ్, లింగం, సత్తయ్య, ఎమ్.డి మోసిన్, హరి, శ్రీకాంత్, లక్ష్మణ్ రావు, రామకృష్ణ, యాదగిరి, జిహెచచవతీతీచంసి అధికారులు, వాటర్ వర్క్స్ మేనేజర్ ఝాన్సీ, ఎస్.ఆర్.పి నాగేశ్వర నాయక్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, సూపర్వైజర్ శివ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలతో రెండు కుటుంబాలు ఛిన్నాభిన్నం

- ట్రాఫిక్ నిబంధనలను పాటించకపోతే కఠిన చర్యలు తప్పవు
- మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అత్యధికంగా ప్రమాదాలు జరుగుతున్నాయి
- జరిమానాలు విధించడం పోలీసులు లక్ష్యం కాదు ప్రతి ఒక్కరు క్షేమంగా ఇంటికి వెళ్లాలి
- సురక్ష అభియాన్ రహదారి భద్రత అవగాహన కార్యక్రమంలో బాలానగర్ డీసీపీ రితీరాజ్







**బాలానగర్, జనవరి 19 (క్రైమ్ మిర్రర్) :** మద్యం సేవించి వాహనాలను నడిపిన, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని బాలానగర్ డీసీపీ రితీరాజ్ అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా, ప్రజల్లో అవగాహన పెంచేందుకు బాలానగర్ పోలీసులు సోమవారం వినూత్న అవగాహనా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సోమవారం హెచ్?ఏఎల్ కమ్యూనిటీ హాల్?లో బాలానగర్ ఇన్?స్పెక్టర్ నర్సింహ రాజు ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రతా అవగాహన సదస్సు నిర్వహించారు. బ్రైట్ కాన్సెప్ట్ హైస్కూల్ యాజమాన్యం సహకారంతో ఈ కార్యక్రమంలో వాహనదారులకు డీసీపీ రితీరాజ్ హెల్మెట్లు పంపిణీ చేశారు.

**కన్నీరు పెట్టించిన బాధితుల గాథలు:**

ఈ కార్యక్రమం కేవలం ప్రసంగాలకే పరిమితం కాకుండా, రోడ్డు ప్రమాద బాధితుల కుటుంబ సభ్యులను భాగస్వామ్యం చేయడం అందరినీ ఆలోచింపజేసింది. ప్రమాద బాధితురాలు వందన మాట్లాడుతూ తన సోదరుడు హెల్మెట్ ధరించకపోవడం వల్ల జరిగిన ప్రమాదం తమ కుటుంబాన్ని ఎలా ఛిన్నాభిన్నం చేసిందో వివరిస్తూ కన్నీటి పర్యంతమయ్యారు. ఒక చిన్న అజాగ్రత్త రెండు కుటుంబాల భవిష్యత్తును అంధకారం చేస్తుందని, ప్రతి ఒక్కరూ విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఆమె కోరారు.

అనంతరం బాలానగర్ డీసీపీ రితీరాజ్ (ఐపీస్) మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల రహిత సమాజ స్థాపనే 'అరైవ్ అలైవ్' ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఏటా సుమారు 3,000 ప్రమాదాలు జరుగుతుండగా, దాదాపు 300 మంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని ఆందోళన వ్యక్తం చేశారు. మైనర్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనం నడపడం, రాంగ్ సైడ్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ వంటి నిర్లక్ష్యపు చర్యలే ప్రాణాలు తీస్తున్నాయని ఆమె స్పష్టం చేశారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై ఉపేక్షించేది లేదని, చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీసుల లక్ష్యం జరిమానాలు విధించడం కాదు, ప్రతి ఒక్కరూ క్షేమంగా ఇంటికి చేరుకోవాలన్నదే మా తపన. ఈ 'అరైవ్ అలైవ్' సందేశం ప్రతి ఇంటికీ చేరాలి బాలానగర్ డీసీపీ రితీరాజ్ తెలిపారు తెలిపారు. ఈ సదస్సులో కూకట్?పల్లి ట్రాఫిక్ ఏడీసీపీ వీరన్న, ట్రాఫిక్ ఏసీపీ గిరి ప్రసాద్, లా అండ్ ఆర్డర్ ఏసీపీ నరేష్ రెడ్డి, కూకట్?పల్లి ఎంవీఐ శ్రీను బాబు, ఆర్టీసీ డిపో మేనేజర్ హరినాథ్, బాలానగర్ ఆర్?ఐ నాగమణి, స్థానిక సంక్షేమ సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కళ్యాణ మండప భూమి పూజలో పాల్గొన్న

**ఎమ్మెల్యే వేముల**

**10 లక్షల విరాళంను ప్రకటించిన ఎమ్మెల్యే**



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయం వారి ఆధ్వర్యంలో అభివృద్ధి పనులలో భాగంగా ప్రభుత్వ భూమిలో కళ్యాణ మండపం నిర్మాణానికి సోమవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్యఅతిథిగా విచ్చేసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ ప్రజలకు మెరుగైన సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. కళ్యాణ మండపం నిర్మాణానికి ఎమ్మెల్యే స్వయంగా రూ. 10 లక్షల విరాళాన్ని ప్రకటించారు. పనులను వేగవంతంగా పూర్తి చేసి పట్టణ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆలయ కమిటీ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్ కు సూచించారు. మండపం నిర్మాణానికి పూనుకున్న ఆంజనేయులు ను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, నాయకులు పోకల దేవదాసు, జడల చిన్న మల్లయ్య, వనమా వెంకటేశ్వర్లు, పందిరి శ్రీనివాస్, పాటి మాధవరెడ్డి, ఎద్దులపురి కృష్ణ, బొబ్బల రామ్ రెడ్డి, గుడిపాటి లక్ష్మీనరసయ్య, బెల్లి సత్తయ్య, గుండెబోయిన సైదులు, ఏళ్ల చంద్రశేఖర్, పందిరి రమేష్, కుక్కల మోహన్, జెర్రిపోతుల సత్యనారాయణ, సిల్వేరు మౌనిక శేఖర్, కొసనం అశోక్, కోనేటి ఎల్లయ్య, మల్లయ్య గౌడ్, బూరుగు కృష్ణ, దాసరి నరసింహ, శ్రీశైలం, రెముడాల మధు, రావుల విజయభాస్కర్ రెడ్డి, పోషబోయిన నరసింహ, కొల్లోజు శ్రీనివాస్, ఆలయ కమిటీ డైరెక్టర్లు గంజి వెంకటేశం, బుద్ధ విమల కృష్ణమూర్తి, రుద్రారపు లింగస్వామి, వరకాంతం నరసింహారెడ్డి, జిట్టా సాయిలు, వనమా నిఖిల్ కుమార్, అర్చకులు, మహిళలు పాల్గొన్నారు.

## శివ స్వాములకు అన్నప్రసాదం(బిక్ష)ఏర్పాటు చేసిన ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం),జనవరి 19:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శివదీక్ష చేస్తున్న స్వాములకు సోమవారం రోజున ఆత్మకూరు(ఎం)గ్రామ ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్ అన్న ప్రసాదం(బిక్ష)ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనకు ఆ పరమేశ్వరుడు ఐశ్వర్యాలు ఆయురారోగ్యాలు కలిగించాలని శివ స్వాములు ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఆత్మకూరు గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్, శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గుండెగాని ఐలయ్య గౌడ్ గురు శివస్వామి అయోధ్య, నరసింహ, శ్రీశైలం, శ్యామ్, విజయ్, ఉపేందర్, సందీప్, సాయి, రాజు, మల్లేష్, విప్లవ్, రవి, సురేష్ తదితర స్వాములు పాల్గొన్నారు.

